మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 28-09-2025 | సంపుటి : 14 | సంచిక :113 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 28-09-2025 | Volume :14 | Issue:113 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** రాష్ట్ర డీజీపీగా శివధర్‌రెడ్డిని నియమించిన ప్రభుత్వం.. గంటల వ్యవధిలోనే కీలక స్థానాల్లో ఉన్న ఐపీఎసలను బదిలీ చేసింది. ఒకేసారి 23మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ప్రభుత్వం నియమించింది. ఆర్టీసీ ఎండీగా ఉన్న సజ్జనార్‌ను హైదరాబాద్ కమిషనర్‌గా బదిలీ చేసింది. త్వరలో పదవీ విరమణ చేయనున్న హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తాకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఎగ్జిక్యూటివ్ వీసీగా బాధ్యతలు అప్పగించింది. ఇక, ఏసీబీ డీజీగా ఉన్న విజయ్‌కుమార్‌ను ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమించింది. సీఐడీ ఏడీజీ చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీగా ఉన్న షికా గోయల్‌ను విజిలెన్స్ డీజీగా నియమించినా, తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌చార్జి పదవిలోనే ఉండాలని ఆదేశించింది. హోంగార్డ్స్ విభాగం ఏడీజీ స్వాతి లక్రాకు ఎస్‌పీఎఫ్ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. లా అండ్ ఆర్డర్ అదనపు డీజీగా ఉన్న మహేశ్ భగవత్‌కు ఏడీజీ పర్సనల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించి, ఆ పదవిలో ఉన్న అనిల్ కుమార్‌ను గ్రేహౌండ్స్, ఆక్టోపస్ దళాల ఏడీజీగా నియమించింది. ఫైర్ సర్వీసు డీజీగా ఉన్న నాగిరెడ్డిని ఆర్టీసీ ఎండీగా బదిలీ చేసింది. పౌరసరఫరాల శాఖ ఎండీగా ఉన్న దేవేంద్రసింగ్ చౌహాన్‌ను మల్టీజోన్-2 ఏడీజీగా నియమించింది. హైదరాబాద్ అదనపు కమిషనర్‌గా ఉన్న విక్రమ్ సింగ్ మాన్‌ను ఫైర్ సర్వీసెస్ డీజీగా, పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా శ్రీనివాసులును నియమించింది. త్వరలో మరింత మంది ఐపీఎసల బదిలీలు జరగనున్నాయని సమాచారం.




**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్) :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి తెలంగాణ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో ఇవాళ (శనివారం) విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ అభినందన్ కుమార్, జస్టిస్ విజయ్ సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే, పిటిషనర్ తరఫున వాదనలు వినిపించారు న్యాయవాది మయూర్ రెడ్డి. మరోవైపు దీనిపై ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న . ఈ విచారణకు తెలంగాణ ప్రభుత్వం తరఫున వర్చువల్‌గా హాజరయ్యారు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286(%ఖ%) కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని ధర్మాసనానికి అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని కోర్టుకు ఏజీ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుపాలని ప్రభుత్వం చూస్తోందని.. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాల సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఏజీని న్యాయస్థానం ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. అవసరమైతే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలని న్యాయస్థానం ఆదేశించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీఓ ఇవ్వడం సరికాదని చెప్పింది. కోర్టుల జోక్యం ఉండకూడదంటే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేసుకోవాలని హైకోర్టు సూచించింది. సోమవారం ప్రభుత్వ నిర్ణయం చెబుతామని హైకోర్టుకు ఏజీ తెలిపారు. ఈ మేరకు తదుపరి విచారణను అక్టోబర్ 8వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు. నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించింది. ఏ క్షణమైనా నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు న్యాయస్థానానికి ఈసీ తెలిపింది. నోటిఫికేషన్ ఇచ్చినా.. ఈ పిటిషన్లను విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

## రేవంత్‌పై హరీశ్‌రావు మాస్ సెటైర్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు హరీశ్‌రావు. కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి.. ఎన్నికల ముందు రజనీకాంత్.. ఎన్నికల



తర్వాత గజినీకాంత్ మాదిరిగా మారిపోయారని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు. రేవంత్.. చీఫ్ మినిస్టర్ కాదు.. రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ అని సెటైర్లు గుప్పించారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేసే పనిలో రేవంత్‌రెడ్డి బిజీగా ఉన్నారని ఆక్షేపించారు. ఆరు గ్యారెంటీలపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## మహేష్ గౌడ్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** ఓటు చోరీ తోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటు చోరీ జరిగిందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని పేర్కొన్నారు మహేష్ కుమార్ గౌడ్. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు చోరీ ఉందని ఆరోపించారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్.ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.



## నోటికాడి ముద్ద లాగొద్దు!




2 లో


## మూసీ ఉగ్రరూపం.. హైదరాబాద్ అతలాకుతలం..

**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ గేట్లు తెరవడంతో నదిలోకి నీటి ప్రవాహం మరింత పెరిగింది. ముప్పు ప్రాంతాల వైపు రాకపోకలు నిలిపివేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరదల వల్ల పాతబస్తీ, అంబర్‌పేట, చాదర్‌ఘాట్ నుంచి ఎంజీబీఎస్ వరకు నీరు చేరింది. ఎంజీబీఎస్ నుంచి బస్సు ప్రయాణాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ పరిస్థితి స్థానికులలో ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీ ఉ


2 లో




# నోటికాడి ముద్ద లాగొద్దు!

హైదరాబాద్, సెప్టెంబర్ 27 ( బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోకు వ్యతిరేకంగా న్యాయపరమైన సమస్యలు సృష్టించి బలహీన వర్గాల నోటి కాడి ముద్ద లాగొద్దని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. గతంలో ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు (ఈబ్ల్యూఎస్) కేంద్రం 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరు వ్యతిరేకించలేదని అన్నారు. ఒకవేళ రాష్ట్రాలు పంపిన ప్రతిపాదనలు.. గవర్నర్, రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉంటే ఆ ప్రతిపాదనల్ని అమలు చేసుకోవచ్చని, ఇటీవల తమిళనాడు కోర్టు తీర్పు సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని గుర్తు చేశారు.

# మూసీ ఉగ్రరూపం..
# హైదరాబాద్ అతలాకుతలం..

ధృత ప్రవాహానికి గోల్నాకలోని అంబేద్కర్ నగర్ నీటి మునిగింది. దీంతో పలు కుటుంబాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. స్థానికులు సహాయక చర్యల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. నిన్న(శనివారం) రాత్రి నుంచి 20 కుటుంబాలు బిల్డింగ్ పైకెక్కి ఉన్నట్లు సమాచారం. బాధితుల సమాచారం తెలుసుకున్న అధికారులు, %ణ=ఖీ% బృందాల ద్వారా సహాయక చర్యలు మొదలుపెట్టారు. వరదల్లో చిక్కుకున్న బాధితులకు బోట్ల ద్వారా ఆహారం అందజేస్తున్నారు. అనంతరం బాధితులందరినీ రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు.అలాగే.. మూసీ నదిలో పెరిగిన వరద ఉధృతికి పురానాపూల్ శివలఘాట్ వద్ద ఉన్న శివాలయం మునిగిపోయింది. ఆ సమయంలో దేవాలయంలో ఉన్న నలుగురు వ్యక్తులు అక్కడే చిక్కుకపోయారు. నిన్న ఒక్కసారిగా వరదరావడంతో నలుగురు ఆలయ సిబ్బంది ఆలయంలోనే ఇరుక్కుపోయారు. ఆలయంలో చిక్కుకున్న వారిని మహేందర్, రాజు, ఆకాష్, జగ్గు భాయ్‌గా అధికారులు గుర్తించారు. వారిని రక్షించేందుకు హైడ్రా, డీఆర్ఎఫ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో నీటి ప్రవాహం పెరగడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు అంతరాయం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. వరద ప్రవాహం తగ్గిన తర్వాత వారిని రక్షించేందుకు మళ్లీ రంగంలోకి దిగనున్నారు.

# ఘట్ కేసర్ వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఘట్కేసర్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలోని వాసవి కళ్యాణ మండపంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం, మండల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు సంఘ సభ్యులు గ్రామ మహిళా మణులు అధిక సంఖ్యలో విచ్చేసి సంబరాలు జరుపుకున్నారు

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తిరుమలగిరి, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పర్యవేక్షణలో కార్యాలయం సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి సంబరాలు చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు హాజరైనారు.

# పీవీఆర్ హైస్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకి ఎంపిక



**జనగాం, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్):** పీవీఆర్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని పురుషోత్తం హన్సిక ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా నక్కల్ లో జరగబోయే 35వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ప్రిన్సిపాల్ శ్రీ పప్పు వెంకట్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ కొంతం కుమార్, విద్యార్థి తల్లిదండ్రులు శ్రీ పురుషోత్తం రాములు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆమె విజయాన్ని అభినందించారు. స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత పొంది పాఠశాలకు జనగామ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# స్వరాష్ట్రం కోసం పదవులను తృణ ప్రాయంగా త్యాగం చేసిన ఘనత బాపూజీది: కొత్తగట్టు మల్లన్న

**తిరుమలగిరి, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):**తిరుమలగిరి మండల కేంద్రంలో పులే అంబేద్కర్ చౌరస్తా లో స్వాతంత్ర సమరయోధుడు , స్వరాష్ట్ర ఆకాంక్షీకుడు, న్యాయ కోవిదుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమాల ఉపాధ్యాయుడు, సామాజిక మహాసభల రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సామాజిక కులాల నాయకులు, సామాజికవేత్తలు, రాజకీయ నాయకులు, మాట్లాడుతూ. స్వాతంత్రోద్యమంలో గాంధీ గారితో వివిధ ఉద్యమాల్లో పాల్గొన్నారని ,స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా కొండా లక్ష్మణ్ బాపూజీ అనేక ఉద్యమాల్లో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమిస్తూ వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, చేనేత కుటీర పరిశ్రమలను అభివృద్ధి పదంలోకి తీసుకొచ్చారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పదవులను తృణప్రాయంగా వదులుకొని ఉద్యమానికి ఊపిరి పోసారని అన్నారు.

నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ముందున్న నాయకులందరికీ అండదండగా ఉంటూ విప్లవాగ్నిలా విరజిల్లారాని అన్నారు. కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇన్చార్జ్ ఎల్లంల యాదగిరి, కందుకూరి ప్రవీణ్, రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, బీసీ హక్కుల సాధన సమితి తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ బండారి కిరణ్, పులిమామిడి వెంకన్న, పులిమామిడి బిక్షం, మద్దూరి రాములు, దుస్స రామ్మూర్తి, దుస్సా ఆంజనేయులు,



గిలకత్తుల రాముగౌడ్, పులిమామిడి నరేష్, ఆమనగంటి నరసయ్య, ఆమనగంటి కృష్ణ, జంపాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడం పట్ల హర్షం



**తిరుమలగిరి సెప్టెంబర్ 27 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మండలం లో జడ్పిటిసి ఎంపీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఎస్టి జనరల్ ప్రకటించినందుకు ప్రజా పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు తిరుమలగిరి మండల సంత్ సేవాలాల్ మహారాజ్ కమిటీ మండల అధ్యక్షులు రాములు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. వారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు అత్యధిక స్థానాలను కల్పించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని ఆయన అన్నారు గతంలో రెండు పర్యాయాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో బీసీలు ఎస్టీలు ఎస్సీలు మైనార్టీలు సబ్బండ కులాలు ఉద్యమంలో పాల్గొన్నారు , ఈ ఉద్యమంలో ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ బీసీలే ఆత్మబలిదానం చేసుకున్నారని ఆయన అన్నారు ఆత్మబలిదానం చలించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని ఆయన అన్నారు,

ఎస్టీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయమని ఆయన అన్నారు, ఎన్నికల ఒక ముందే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ ఉచిత విద్యుత్ , గృహాలకు ఉచిత విద్యుత్తు ఉచిత బస్సు లాంటి పథకాలను అమలు చేశారని ఆయన అన్నారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

# పెద్దమదూరు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**దేవరుప్పుల,సెప్టెంబర్ 27(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం పెద్దమదూరు గ్రామంలో ఏడవ రోజు బతుకమ్మ సంబరాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాటలు పాడి సంబరాలను మరింత ప్రత్యేకం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ అనేది మహిళలకు ప్రత్యేకమైన పండుగ ఈ పండుగలో మన తెలంగాణ సాంప్రదాయం, ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయి. పూలతో అలంకరించే బతుకమ్మ మన ప్రకృతిపట్ల గల ప్రేమను, గౌరవాన్ని తెలియజేస్తుంది. మహిళలు ఒక చోట చేరి పాటలు పాడుతూ, ఆడుతూ ఈ పండుగను జరుపుకోవడం సామాజిక ఐక్యతకు ప్రతీక అని అన్నారు.

అలాగే, మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో గొప్పదని, బతుకమ్మ పండుగ వారిని మరింతగా ఏకం చేస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ఈ విధంగా తరతరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే గుర్తుచేశారు. గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువత, పిల్లలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొనడం వల్ల గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది.

# దుర్గమ్మ అమ్మవారి మండపాన్ని సందర్శించిన బండి రమేష్





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద భక్తుల సందడి కొనసాగుతోంది . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో బోయిన్పల్లి డివిజన్లో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గమ్మ మండపాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు %ు% జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్%ు% కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సందర్శించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, శ్రీరామ్ మూర్తి, రాజేందర్ ,అస్లాం, అత్తర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాల పై అవగాహన





**తిరుమలగిరి,సెప్టెంబర్ 27(నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)**తిరుమలగిరి మండల కేంద్రంలోఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు తిరుమలగిరి ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని అనంతారం గ్రామం లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డుప్రమాదాలు,డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏ టి ఎం కార్డ్ వివరాలు,ఓ టిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారుసైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పిలుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సలీమ్,హరిబాబు,సంజీవ చారి, విజయ్ కుమార్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, కృష్ణ,చారి,పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన మండల పార్టీ నాయకులు





**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 27(నమస్తే హైదరాబాద్):**యాదాద్రి జిల్లాఆత్మకూర్ (ఎం)మండల కేంద్రం లో ని భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల నాయకులు జిట్ట కిరణ్ దివ్య వివాహం శనివారం వై బి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ,బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ,బి ఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి , బీజేవైఎం యువమోర్చా జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**సూర్యాపేట, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అన్ని డిపార్ట్మెంట్ల మహిళా ఉద్యోగులు ఘనంగా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం జరిగింది బతుకమ్మ పండుగను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగన తెలంగాణ అస్తిత్వమని కొనియాడరు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అలరించిన బతుకమ్మ పాటలకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అభినందించి బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కె. సీతారామారావు, కలెక్టరేట్ స్టాప్ దున్న శ్యామ్, సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, సారథి టీం లీడర్స్. పల్లెల లక్ష్మణ్, వెన్నెల నాగరాజు, సారథి కళాకారులు గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, ఈర్ల సైదులు, దప్పు శంకర్, పల్లెల రాము, పాక ఉపేందర్, వేముల శ్రావణ్, మేడిపల్లి వేణు, వంటేపాక ప్రియాంక, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, చెల్లా లక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, మేడి ఇంద్రజ, నెమ్మాది స్రవంతి, సిరి పంగి రాధ, మేడి ప్రియదర్శిని, పోతరాజు శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# దాండియా నైట్ ప్రోగ్రాంలో యువకులను ఉత్సాహపరిచిన మాజీ కౌన్సిలర్

## దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న మెట్టు బాల్ రెడ్డి





**పోచారం ,సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్):**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆర్ జి కే కాలనీ లో దుర్గామాత దేవీ నవరాత్రుల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. 6వ రోజు అమ్మవారు లలితాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శనివారం రోజు సాయంత్రం ఆదర్శ్ యూత్ కమిటీ సభ్యులు దాండియా నైట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని లలితాదేవి రూపంలో ఉన్న దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీవాసులు అయిన మహిళలు, చిన్నారులు, యువకులు, ఆదర్శ యూత్ కమిటీ సభ్యులను ఉత్సాహపరుస్తూ తను కూడా చిన్నారులతో పాటు కలిసి దాండియా ఆటలు పాటలకు అనుగుణంగా ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్ జి కే కాలనీలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం నా మనసుకు చాలా సంతోషాన్నిచ్చింది కాలనీవాసులు చాలామంది నిరుపేదలు ఉన్నారని ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు చూపించి వారందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అమ్మవారిని కోరుకున్నానని అన్నారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి మండపం వద్ద దాండియా నైట్ ప్రోగ్రాం నిర్వహించడం, ఈ ప్రోగ్రాంలో మహిళలు యువకులు, కాలనీవాసులు చిన్నపిల్లలు అందరూ కలిసి ఐకమత్యంతో దాండియా ఆటపాటలలో పాల్గొని భాగస్వాములు కావడం మంచి శుభ పరిణామం, ఎల్లప్పుడూ కాలనీవాసులంతా ఇలానే ఐక్యమత్యంతో కలిసి ఉండి ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఆదర్శ యూత్ కమిటీ సభ్యులకు కాలనీవాసులకు నా వంతు సహాయ సహాకారాలు అవసరమైనప్పుడు వారికి అండగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు భోదాసు సురేష్ నాగరాజ్ గౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హేండిగా మధు యాది ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ కిరణ్ రెడ్డి దుర్గా పటేల్ అజయ్ జాదవ్ సాయి చందు నవీన్ అమీర్ వినయ్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ ప్రసాద్ రాహుల్ రమ్మీ సాంబ సోను వినయ్ వర్మ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎస్ సి ఎస్ లేన్ లో బతుకమ్మ వేడుకలు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎఫ్ ఎస్ సి ఎస్ లేన్ లో 13 వార్డ్ లో 7వ రోజు అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**ఆత్మకూరు (ఎం),సెప్టెంబర్ (27) (నమస్తే హైదరాబాద్):**యాదాద్రి జిల్లా,ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనం లో శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీ బిడ్డల అభ్యుదయానికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు . మాజీ మంత్రి గా చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు . ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీలకు పెద్ద పీట వేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు . బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు . కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనం కొనసాగించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు , కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి , మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా , మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ , పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్ , ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య , ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ ,మల్లయ్య , వెంకటేశం , పురుషోత్తం , యాదగిరి , నర్సింహ తదితరులు పాల్గొన్నారు

# నేడు అంబర్ పేట ఎస్టీపీ ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

## ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్):** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అంబర్ పేట(రామంతాపూర్- రాంరెడ్డి నగర్)లో సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆదివారం 28వ తేదీ వస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు. నియోజకవర్గంలోని ఉప్పల్, హబ్సిగూడ, రామంతపూర్ నాచారం మల్లాపూర్, హెచ్ బి కాలనీ కాప్రా, చర్లపల్లి, చిలుక నగర్, ఏఎస్ రావు నగర్ తదితర డివిజన్లకు చెందిన పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## బుగ్గనగర్ లో బతుకమ్మ వేడుకలు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బుగ్గనగర్లో 7వ రోజు అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. వారు మాట్లాడుతూ ఘట్కేసర్ లో ప్రతిసారి 7వ రోజు బతుకమ్మ పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గనగర్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వర్ధమానుకోటలో ఉచిత పశువైద్య శిబిరం



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 27)** మండల పరిధిలోని వర్ధమానుకోట పశువైద్యశాల యందు శనివారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా 40 గేదెలు, 05 ఆవులకు చూడి పరీక్షలు,25 ఎదకురాని పశువులకు మరియు 10 గర్భకోశ సమస్యలు ఉన్న పశువులకు చికిత్స చేయడం జరిగినదని,15 దూడలకు నట్టల మందు త్రాగించడం జరిగినదని నాగారం మండల పశు వైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న, తుంగతుర్తి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి రవి ప్రసాద్, తిరుమలగిరి వెటర్నరీ డాక్టర్ టి నవీన్, ఫణిగిరి వెటర్నరీ డాక్టర్ పి.మౌనిక ప్రియదర్శిని, పసునూరు జెవివో వై. నాగరాజు, ఎల్ఎస్ఎటీ మురళి, గోపాలమిత్రులు లింగమల్లు,65 మంది వర్ధమానుకోటకు చెందిన రైతులు పాల్గొన్నారు.




## హబ్సిగూడ,రామాంతపూర్ డివిజన్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్ ):**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హబ్సిగూడ డివిజన్ మధుర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,రామంతాపూర్ సత్యనగర్ కాలనీ,ఆనంద్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన మండపం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండప నిర్వాహకులు పాల్గొన్నారు



# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అన్ని సదుపాయాలు సమకూర్చుతాం..కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





**కూకట్పల్లి, సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్ ):** ప్రతి ఏటా ఆల్విన్ కాలనీ124వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహించే బతుకమ్మ దసరా ఉత్సవాలు ఈసారి కూడా అంబిర్ చెరువు కట్ట మీద ఘనంగా నిర్వహించే విషయమై ఉత్సవాలు నిర్వహించే ప్రాంగణా స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ దసరా ఉత్సవాలకు వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లును అందిస్తామని అన్నారు. మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని మరియు పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. అలాగే చెరువులో అక్కడక్కడ ఉన్న గుర్రపు డెక్కను కూడా ఎంటమాలజి సిబ్బందితో తొలగిస్తామని అన్నారు. మనమందరం కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, విఠల్, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కె.నరసింహులు, సిద్దయ్య, రాంచందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నేమూరి శంకర్ గౌడ్





**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నేమూరి శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ కుమార్.శనివారం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పూల గుచ్చము ఇచ్చి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు మండలి దయాకర్, మోకా నాని , కొల్లా శంకర్ ,భోగాది వెంకటేశ్వరరావు ,నాగేంద్ర , కాకుమాను లక్ష్మణరావు , గడ్డం కిషోర్ నాగరాజు , కలిగినీడి ప్రసాద్ ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి ఆలయంలో లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు





**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ మహంకాళి దేవాలయంలో శనివారం అమ్మవారిని శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి పలువురు ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, దేవి అభిషేకం, తిరుమంజన సేవ, దేవి అలంకరణ, ప్రభాత దర్శనం, ఏకాదశ హరతులు, చతుష్టపచార పూజలు, కుంభ హారతి, తీర్థ ప్రసాద వితరణ, దుర్గా హెూమం, సాయంత్రం ప్రదోషకాల, చుతు షష్టుపచార పూజ, సామూహిక అష్టోత్తర కుంకుమార్చనలు, నక్షత్ర హరతి, తీర్థ ప్రసాద వితరణ, ఏకాంత సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు బిక్కుమళ్ల అంజయ్యగుప్త, సల్ల రాజిరెడ్డి, ఈగ ఆంజనేయులు, భాస్కర్, గుమ్మడవెల్లి కృష్ణ, మురళీ, అన్నపు రెడ్డి కృష్ణారెడ్డి, నరేష్, శాగ శేఖర్, రాఘవేంద్ర, పబ్బతి శేఖర్ రెడ్డి, కాసిరెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 27)** నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో... ,చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... బంగారు బొమ్మ దొరికే నమ్మో ఈ వాడలోన.,. అంటూ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఆటలాడి పాటలు పాడి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఎనగందుల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, డాక్టర్ హర్ష వర్ధన్,హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పిహెచ్ఎన్ఓ అరుణ కుమారి, సూపర్ వైజర్ వినోద,నర్సింగ్ ఆఫీసర్ సుజాత, రాజీవ్,యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు, ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాలా ప్రవాహానికి అడ్డుగా గోడ తొలగింపు...





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లోని ప్రభుపాద లే ఔట్ కాలనీలోని వరద నీటి కాలువలు అడ్డంగా అపర్ణ కన్స్ట్రక్షన్ గోడ కట్టడంతో వరద నీరు ప్రవాహం సరిగా వెళ్లక కాలనీలు ముంపు కు గురవుతున్నాయి. ఈ క్రమంలో శనివారం సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే గాంధీ పరిశీలించి నాల ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడ తొలగింపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరుతుందని, వర్షం పడిన ప్రతిసారి కాలనీ ముంపుకు గురవుతుందని అన్నారు. అపర్ణ కన్స్ట్రక్షన్ వారు చేసిన నిర్వాహకం తో వరద నీరు బయటకు వెళ్లకుండా అడ్డుగా గోడ కట్టడంతో వరద నీరు వెనక్కి వచ్చి కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, అపర్ణ వాళ్ళు ఎక్కడ ఉంటే అక్కడ చుట్టపక్కల కాలనీ వాళ్లకు ఇబ్బందులు తప్పట్లేదు అన్నారు. వారి అవసరాలకనుగుణంగా నాలాను మలుపు తిప్పడంతో గోడ అడ్డంగా కట్టడం వలన తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అపర్ణ వాళ్ళు మసీదు బండ, గోపన్ పల్లి, గంగారంలో కూడా నాళాల ను మళ్లించి వారి స్వలాభం కోసం నిర్మాణాలు చేపట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాల పై ఆక్రమణలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, నిర్దాక్షిణ్యంగా ఆక్రమణలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని ,ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ లో అమ్మవారికి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనగూడ రామకృష్ణ నగర్ కాలనీలో అమ్మవారి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రి నాథ్ గౌడ్, జర్నలిస్ట్ సురేష్ , ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎమ్మెస్ శ్రీనివాస్ రెడ్డి, కాంతి రాజు,హరికృష్ణ కృష్ణారావు బాదం సురేష్ రెడ్డి బ్రహ్మారెడ్డి చంద్రసేనారెడ్డి కేశవరెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**ఆత్మకూరు( ఎం) సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్):** మండలం లోనిపల్లె పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి ఘనంగా,డప్పు చప్పుళ్ల ,కోలాటాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గృహ ప్రవేశం చేసి, ఇంట్లో ప్రత్యేక పూజలు చేసి ,పాలు పొంగించారు. ఇచ్చిన మాట ప్రకారం పట్టు బట్టలతో పాటు యటాను కూడా బీర్ల అయిలయ్య ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుర్గామాతను దర్శించుకు ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి పూజ కార్యక్రమంలో శనివారం పిఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి ,శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండలో ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఐశ్వర్యం, ఆయురారోగ్యం, శాంతి, సంతృప్తి లభించాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**నమస్తే హైదరాబాద్ , (27) సెప్టెంబర్, యాదాద్రి జిల్లా, ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రం లో ని గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్‌లో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో, సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్%-%భువనగిరి, రాయల్ డయాగ్నోస్టిక్స్, బయోమేల్, గ్యాప్మెడ్, బోర్న్ వే వారి సహకారంతో ఈ రోజు మెగా ఉచిత సాధారణ మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, బీజేపీ గ్రామ శాఖ అద్యక్షులు లోడివెంకటయ్య ,బండారీసత్యనారాయణ,మురారీశెట్టి మల్లేశం పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి, గ్రామీణ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అభినందించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, “గ్రామీణ ప్రజలు నిత్యజీవితంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నప్పటికీ అందరికీ సకాలంలో వైద్య సేవలు అందడం కష్టసాధ్యమవుతోంది. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. వైద్య సేవలను సమాజానికి చేరువ చేస్తున్న సంధ్య మల్టీ స్పెషాలిటీ మరియు డెంటల్ హాస్పిటల్తో పాటు సహకరిస్తున్న సంస్థలకు అభినందనలు తెలియజేస్తున్నాం” అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించగా, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా దంత వైద్య విభాగంలో అనేక రోగులు లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సాయికిరణ్, డా. సుధీర్ రెడ్డి, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తాల శ్రీనివాస్, బయోమెల్ ఎం.డి సిద్ధులు, హాస్పిటల్ సిబ్బంది గంధమల్ల మధు, నరేష్, శిరీష, సౌమ్య, శృతి, గాయత్రి, రాజేష్ తదితరులు పాల్గొని సేవలందించారు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందడం విశేషం. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించి, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం జరగాలని కోరారు ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, మొలుగూరి సత్యనారాయణ, యాస గోవర్ధన్ రెడ్డి,పంజాల కాశీనాథ్,మజ్జిగ వెంకన్న,కోరే అశోక్, లోడి రవి,మజ్జిగ శ్రీశైలం,పంజాల మధు,యాస శ్రీకాంత్,మరాఠీ శ్రీశైలం,లోడి నిఖిల్,మల్గ క్రాంతి, కోరే మహేష్,పంజాల రాజు,పంజాల వివేకానంద, లోడి మహేష్,నాతి వినయ్,కోరే హరీష్,లోడి మణికంఠ,ఎండీ యూనుస్,చేపూరు సోమేశ్వర్ సాయి, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి అవతార రూపంలో భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారు. నాచారం డివిజన్ శ్రీ మహంకాళి సహిత ఈశ్వరాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తోపాటు డివిజన్ బిజెపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ,చంద్రమౌళి, మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, అభిషేక్ గౌడ్,రమేష్, ఉదయ్ రెడ్డి, వేణు గోపాల్, శేఖర్ గుప్త, వెంకటేష్, మూల వెంకటేష్, ఆనంద్ కుమార్,శ్రీనివాస్ యాదవ్, అనిత రెడ్డి, మంజుల వాణి,వరలక్ష్మి,కళావతి లావణ్య, పార్వతి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నాచారం పోలీస్ స్టేషన్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ హెచ్ ఓ ధనుంజయ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**
నాచారం పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్( ఎస్ హెచ్ ఓ) గా పదవి బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ ధనుంజయ ని శనివారం నాచారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లి ఇన్స్పెక్టర్ ధనుంజయ కి పుష్ప గుచ్చాన్ని అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, విట్టల్ యాదవ్, దాసరి కర్ణ, రామచందర్, భూపాల్ రెడ్డి, టేకి రాజశేఖర్, మక్బూల్, చంద్రశేఖర్, సుగుణాకర్, వాసు, రోహిత్, నరసింహ, యూసుఫ్, మల్లికార్జున్ గౌడ్, లడ్డు, జయరాజ్, బాలరాజ్, ఈశ్వర్, కిట్టు, హరీష్, ఫైజ్ గ్యాస్ ఉద్దీన్, సంతోష్, కోటి, ముధసీర్, నాని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల ప్రోత్సాహానికి ప్రభుత్వం పెద్దపీట

కాసిపేట, సెప్టెంబరు 27 కుల వృత్తులను ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రోత్సహిస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం కాసిపేట మండలం ముత్యంపల్లికి చెందిన ముద్దం రాధకు సంచార చేపల విక్రయ వాహనాన్ని అందజేసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మండలంలోని ఐదు గ్రామాలకుచెందిన 118 మంది రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేశారు. ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన ద్వారా మంజూరైన రూ. 57.39 లక్షల విలువ గల టార్పాలిన్, స్ప్రే బ్యాటరీలు, ఆయిల్ ఇంజన్‌లు, పవర్ వీడర్, కరెంటు మోటారు, కల్టీవేటర్, సోలార్ ఫెన్సింగ్ కిట్‌లను లబ్దిదారులకు అందించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డీపీఎం రాజబాబు, ఏపీఎం రాజ్‌కుమార్, పీవో వెంకటకృష్ణ , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ఎదలకు అండగా ఉండి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ప్రజల అభివృద్ధి కోసం వివిధ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## -దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల



ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్): ,చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో దుర్గామాత అమ్మవారి మండపాలను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దర్శించి ప్రత్యేక పూజ నిర్వహించారు.డివిజన్ లోని కళ్యాణ్ పురి, ఇందిరానగర్ కాలనీ,



చిల్కానగర్ ట్రాలీ ఆటో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాలలో ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాధన వితరణ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, బంటి ,శ్యామ్ లు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లకు ప్రత్యేక మొబైల్ టీం ఏర్పాటు ..

ఆస్తి పన్ను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించండి...కమిషనర్ ఎ.శైలజ



**బోడుప్పల్ , సెప్టెంబర్ 27 (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2024-25 ఆర్ధిక సంవత్సరము ఆస్తి పన్ను బకాయిలు వసూలు కొరకు ప్రత్యేక మొబైల్ టీమ్ (జప్తు వాహనం) ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భముగా కమీషనర్ ఎ. శైలజ మాట్లాడుతూ జప్తు వాహన ఏర్పాటు ముఖ్య ఉద్దేశమును వివరించారు. ఆదే విధముగా 100% ఆస్తి పన్ను బకాయిల వసూల్ కొరకు అవసరమైన చర్యలలో భాగముగా కమీషనర్, రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ ల మొబైల్ టీమ్ దీర్ఘ కాలాముగా బకాయి గల మరియు అధిక మొత్తం బకాయి దారులు ఇంటికి రెడ్ నోటీసు జారీ చేయడం జరుగుతుంది. ఇట్టి రెడ్ నోటీసు జారీ చేసిన వారం (07) రోజులలో చెల్లించని వారి ఇంటికి జప్తు వాహనం ద్వారా వెళ్లుతారని చెల్లించని వారిని మున్సిపల్ చట్టం- 2019 యందలి సెక్షన్ 100 (2) మరియు జీవో ఎంఎస్ నంబర్:230 తేదీ :11-12-2020 యందలి నిబంధనలు అనుసరించి యజమానుదారుల యొక్క బకాయి కి సరిపడ చారాస్తి జప్తు చేయబడుననని మరియు మంచి నీటి కనెక్షన్, డ్రైనేజి కనెక్షన్ తొలగిస్తారని తెలిపారు.యజమానుదారులు ఆస్తి పన్ను సకాలములో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# వెలుగు గుట్ట శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## ౧- ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ దుర్గా పరమేశ్వరి



**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ప్రక్కన ఉన్నా వెలుగుగుట్ట దేవాలయం నందు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆరవ రోజు శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో అత్యంత కన్నుల పండుగగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం, దుర్గాసూక్తము, శ్రీ సూక్తంతో మహాభిషేకం, మహాలక్ష్మీ అలంకారం, సుహాసినిలచే కుంకుమార్చన, 16 రకాల హారతులు, మహా మంగళహారతి మంత్రపుష్పము తీర్థప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల మధ్య కన్నుల పండుగ జరిగింది. తదనంతరము చండీ హెూమము పేద పండితులచే నిర్వహించడం జరిగింది. మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ విశేషంగా విచ్చేసిన భక్తుల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. అలాగే సాయంత్రం 6 గంటలకు తులసీదళాలతో శ్రీచక్రానికి అర్చన జరిగినది. తదనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ



ఎనిమిది గంటలకు ఊంజల్ సేవ దేవాలయ అర్చక సిబ్బందిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటు దేవాలయ కార్యనిర్వాహణాధికారి, కమిటీ సభ్యులు రఘు, మురళీకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, దాతలు విజయ్ కుమార్ , సురేష్ బాబు , రాజకుమార్ పాండే , గౌరిగే మల్లేష్ (ఏ.జి.పి) దంపతులు, మంజుల,లక్ష్మి,కవిత,సునీత విశేషమైన భక్తులు నడుమున శనివారం కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. ఆదివారం అమ్మ వారు మహాచండి అలంకారంలో దర్శనం ఇవ్వనున్నారు.

# వేములవాడలో పూల జాతర

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 27 వేములవాడ మూలవాగు తీరంలో ఏడోద్దుల సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చుకుని తీసుకువచ్చిన మహిళలు, యువతులతో మూలవాగు బతుకమ్మ ఘాట్ జనసంద్రంగా మారింది. మహిళలకు మున్సిపల్ సిబ్బంది పూలను చల్లుతూ స్వాగతం పలికారు. మూలవాగులో ఏర్పాటు చేసిన శివుడి భారీ విగ్రహం ముందు మహిళలు బతుకమ్మలను ఆడారు. మహిళలు ఆడిన కోలాటం, దండియా ఆటలు పలువురిని ఆకట్టుకున్నాయి. సాయినగర్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సతీమణి మాజీ జడ్పీటీసీ ఆది వనజ, బద్దిపోచమ్మ ఆలయ పరిసరాల్లో బీజేపి నేత ప్రతాప రామకృష్ణ సతీమణి మాజీ కౌన్సిలర్ ప్రతాప హిమబిందు స్థానిక మహిళతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం మూలవాగులో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్లో, మూలవాగులోని నీటిలో బతుకమ్మలు నిమజ్జనం చేసి పసుపు రాసుకుంటూ.. వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. వెంట తీసుకువెళ్లిన సద్దులను ఒకరికి ఒకరు పంచిపెట్టుకుని ఆరగించారు. చిన్నపాటి వర్షం పడినప్పటికి మహిళలు బతుకమ్మ ఆడారు.రాజన్న ఆలయంలో ఆకట్టుకున్న మహిళల ఆటపాటలు..

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో బతుకమ్మ వేడుకలు ఏడు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పట్టణానికి చెందిన మహిళలు ఆలయానికి తరలివచ్చి బతుకమ్మ ఆడి వద్ద కోలాటం, దండియా ఆటలాడడం ఆకట్టుకున్నాయి. అనంతరం ధర్మగుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు.

వేడుకలకు హాజరైన ప్రముఖులు..




వేములవాడ పట్టణంలోని సద్దుల బతుకమ్మ సంబరాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మఖ్యఅతిథిగా హాజరయ్యారు. బతుకమ్మ ఘాట్ వద్దకు వచ్చిన ఆది శ్రీనివాస్ ఎస్పీ మహేష్ బి. గితే, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డిలతో కలిసి బెలున్ ఎగరవేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. అనంతరం మూలవాగులో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ వద్దకు వచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అలాగే సంబరాల్లో ప్రజాగాయకురాలు, బహుజన బతుకమ్మ రాష్ట్ర కన్వీనర్ విమలక్క, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవందర్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సుశీలరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి తదితరులు సంబరాల్లో పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## -తొలితరం ఉద్యమకారుడికి ఘనంగా నివాళులు : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):**తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వేములవాడకు ఓ ప్రత్యేకత ఉంది..

వేములవాడ కల్చరల్, సెప్టెంబరు 27 రాష్ట్రంలోనే వేములవాడకు ఓ ప్రత్యేకత ఉందని, అంతలా తొమ్మిది రోజులు బతుకమ్మ పండగ జరుపుకుంటే ఇక్కడ ఏడు రోజుల్లో జరుపుకోవడ మే ప్రత్యేకత అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేముల వాడ పట్టణంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా మున్సిపల్ కార్యాల యం నుంచి బతుకమ్మ తెప్ప వరకు గౌరమ్మ ఊరేగింపు నిర్వహించి తెప్పవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీని వాస్ మాట్లాడుతూ మహిళలు సంబరంగా జరుపుకునే బతుకమ్మ పండగకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. వేములవాడలో ఆడపడుచులందరూ కలిసి ఆడుకునే పండగగా ప్రసిద్ధికెక్కిందన్నా రు. ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకుందని గుర్తు చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ తమ కష్టసుఖాలను, ప్రేమ ఆప్యాయతలను పాటు రూపంలో మేళవించడం బతుకమ్మ పండగ ప్రత్యేక అన్నారు. రాష్ట్ర మహిళలకు, ప్రజలకు బతుకమ్మ శుభాకాం క్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# న్యూ రాఘవేంద్ర కాలనీలో దేవి నవరాత్రి ఉత్సవాలు



నల్గొండ పట్టణం న్యూ రాఘవేంద్ర నగర్ కాలనీలో శనివారం దేవి నవరాత్రుల ఉత్సవాల భాగంగా అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంగా దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు అనంతరం కాలనీవాసులు అభిషేకం, అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో సాయికుమార్, మణికుమార్, సంతోష్ రెడ్డి, మాంద్ర వినయ్, విగ్రదాత మల్లికార్జున్ అంకిత, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకే జడ్పీ పీఠం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకమైన రిజర్వేషన్లు ఖరారయ్యాయి. జిల్లా పరిషత్ చైర్మన్ పదవి బీసీలకు దక్కనున్నది. ఈ స్థానాన్ని బీసీ జనరల్ స్థానంగా పేర్కొంటూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. బీసీ వర్గాలకు చెందిన మహిళలు, పురుషులు ఎవరైనా ఈ స్థానానికి పోటీపడే అవకాశముంటుంది. గతంలో ఈ స్థానం ఎస్సీ మహిళలకు రిజర్వు అయింది. అలాగే జిల్లాలోని 15 జడ్పీటీసీ, 15 ఎంపీపీ స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈమేరకు జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్ల జాబితాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం విడుదల చేశారు. 15 జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల్లో మూడు జనరల్, మూడు జనరల్ మహిళా, మూడు బీసీ జనరల్, మూడు బీసీ మహిళా, రెండు ఎస్సీ జనరల్, ఒకటి ఎస్సీ మహిళా స్థానాలుగా ప్రకటించారు. కొత్తపల్లి, వీణవంక, హుజురాబాద్ మండల ప్రజాపరిషత్ స్థానాలు జనరల్ కేటగిరిలో ఉన్నాయి. గంగాధర, మానకొండూర్, గన్నేరువరం జనరల్ మహిళకు రిజర్వేషన్ అయ్యాయి. చిగురుమామిడి, ఇల్లందకుంట, జమ్మికుంట స్థానాలు బీసీ జనరల్ కాగా, చొప్పదండి, శంకరపట్నం, రామడుగు బీసీ మహిళలకు రిజర్వు చేశారు. కరీంనగర్ రూరల్, తిమ్మాపూర్ ఎంపీపీ స్థానాలు ఎస్సీ జనరల్ కాగా, వి.సైదాపూర్ ఎస్సీ మహిళకు కేటాయించారు.

15 జడ్పీటీసీ స్థానాల్లో కొత్తపల్లి, గంగాధర, గన్నేరువరం జనరల్ కాగా, మానకొండూర్, చిగురుమామిడి, హుజురాబాద్ స్థానాలు జనరల్ మహిళకు రిజర్వేషన్ అయింది. చొప్పదండి, ఇల్లందకుంట, వీణవంక స్థానాలు బీసీ జనరల్, శంకరపట్నం, తిమ్మాపూర్, జమ్మికుంట స్థానాలు బీసీ మహిళకు రిజర్వు అయ్యాయి. ఎస్సీ జనరల్‌గా కరీంనగర్ రూరల్, రామడుగు స్థానాలు ఉండగా, వి.సైదాపూర్ ఎస్సీ మహిళకు కేటాయించారు. నిన్నమొన్నటి వరకు జడ్పీటీసీ, ఎంపీపీగా పోటీ చేస్తున్న ట్లు వివిధ పార్టీల నేతలు ఆశలు పెట్టుకోగా రిజర్వేషన్లు కొందరికి అనుకూలంగా, మరికొందరికి ప్రతికూలంగా వచ్చాయి. దీనితో అనుకూలంగా ఉన్న అభ్యర్థులు సంతోషంతో పోటీకి సన్నద్ధమవుతుండగా రిజర్వేషన్లు ప్రతికూలంగా ఉన్నవారు ఎంపీపీకి బదులుగా జడ్పీటీసీ చేయాలని, జడ్పీటీసీలకు బదులుగా ఈసారి ఎంపీపీ చేస్తే అవకాశముంటుందా అంటూ చర్చించుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అప్పుడే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంటోంది. మరోవైపు వివిధ రాజకీయ పార్టీల నేతలు కూడా రిజర్వేషన్ స్థానాల వివరాలను తెలుసుకొని ఆయా స్థానాల్లో ఎవరిని పోటీలో దింపుతే బాగుంటుందని, ఆయా స్థానాలో ఎవరెవరు పోటీలో ఏయే పార్టీ నుంచి పోటీ చేస్తారనే విషయాలను తెలుసుకుంటున్నారు. కొన్ని స్థానాల్లో రిజర్వేషన్ కేటగిరికి సంబంధించిన ఆశావహులు లేకపోవడంతో కొత్త అభ్యర్థులు కూడా రంగంలోకి దిగే అవకాశాలు ఏర్పడ్డాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ఎంపీపీ, జడ్పీటీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రాష్ట్ర ప్ర?భుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తూ మరోసారి రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టాలని కోరారు. రిజర్వేషన్లను అధికారికంగా ప్రకటించడంతో ఈ రిజర్వేషన్లతోనే ఎన్నిక లు నిర్వహిస్తారా లేక ఎమ్మెల్యే చేసిన ఆరోపణలతో మరోసారి రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతారో చూడాల్సి ఉంది. మరోసారి రిజర్వేషన్ల ప్రక్రియ చేపడితే ప్రస్తుతం ప్రకటించిన రిజర్వేషన్లు తారుమారు అయ్యే అవకాశాలు ఉంటాయనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే తప్ప సందేహాలు సమాధానం లభించదని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

# కమీషన్లు రావనే బీఆర్ఎస్ హయాంలో ఇళ్లు కట్టలేదు

సికింద్రాబాద్, సెప్టెంబరు 27 కమీషన్లు రావనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వలేదని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. భారీగా కమీషన్లు దండుకోవచ్చనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో ఏడాదికి లక్ష ఇళ్లు నిర్మించి ఇచ్చినా, ఈ పాటికి పది లక్షల ఇళ్లు పేదలకు దక్కేవని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంత భాగా లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని రసూల్‌పురా జోపిడి సంఘంలో రూ.22.32 కోట్లతో 5 బ్లాక్‌లుగా నిర్మించిన 288డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పొంగులేటి శనివారం ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూఅర్బన్ ప్రాంతాల్లో పెండింగులో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేస్తామని తెలిపారు. సొంత స్థలాలు కలిగిన వారికి ఇళ్ల నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శుభవార్త చెబుతుందన్నారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రసూల్‌పురాలో గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నిధుల కొరతతో పెండింగ్‌లో ఉండగా, తమ ప్రభుత్వం నిధులు కేటాయించి, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందని వెల్లడించారు. ప్రజలు ఎంతో ఆశగా ఇళ్ల కోసం ఎదురు చూసినా కూడా బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించలేదని విమర్శించారు.



తమ ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేశామని, ప్రస్తుతం గృహప్రవేశాలు సైతం జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలనే విషయంపై ముఖ్యమంత్రితో, మంత్రి పొంగులేటితో కలిసి తాను చర్చిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ఎంపీ ఈటల మాట్లాడి కంటోన్మెంట్ స్థలాలు కేటాయిస్తే వేలాది మంది పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లతోపాటు కొత్తగా తాము రేషన్ కార్డులు ఇస్తున్నామని చెప్పారు.

# దాండియా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సినీ డైరెక్టర్ నక్కిన త్రినాథరావు





**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఎన్ ఎస్ ఎల్ అపార్ట్మెంట్ లో డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ డైరెక్టర్ నక్కిన త్రినాధరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దాండియా ఆడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ డైరెక్టర్ నక్కిన త్రినాథరావు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాండియా-గర్బా నృత్యాల హోరులో నగరవాసులు మునిగితేలనున్నారని ఇప్పటికే పలు ప్రముఖ డీజేలు, ఫుడ్ స్టాల్స్తో పాటు ఫ్లీ మార్కెట్స్ నిర్వహణకు ఏర్పాట్లు చకచకా సాగిపోతున్నాయ ని, సంప్రదాయంతో పాటు ఆధునికతనూ కలగలిపి డిజైన్ చేస్తున్న ఈవెంట్స్ సకుటుంబ సపరివార సమేతంగా అలరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవి కుమార్,వెంకట రెడ్డి, ఎన్ఎస్ఎల్ వాసులు రవి, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ప్రజాసేవే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

### గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఇచ్చిన హామీ ప్రకారం మల్లాపూర్ ఎస్ సి. బస్తీ లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి





**ఉప్పల్, సెప్టెంబర్ 27 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఎస్ సి. బస్తీలో గతంలో బస్తీ బాట కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం భూగర్భ డ్రైనేజీ పనులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో శుక్రవారం పూర్తి చేసామని, ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రధాన లక్ష్యం అని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు. బస్తీ బాట కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు 80% పనులను పూర్తి చేశామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు నెమలి అనిల్ కుమార్ ని ఆత్మీయంగా సత్కరించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది.కార్యక్రమంలో బస్తీ వాసులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు స్థానిక యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు.

జగిత్యాల, సెప్టెంబరు 27 : జిల్లాలోని ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మూడు రోజులుగా రిజర్వేషన్లపై కసరత్తు చేస్తున్న అధికారులు ఎట్టకేలకు శనివారం ప్రక్రియను పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. జడ్పీ చైర్మన్ స్థానాన్ని జనరల్ మహిళకు కేటాయించారు. కాగా జిల్లాలోని 20 జడ్పీటీసీ, 20 ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసినా అధికారులు అధికారికంగా ప్రకటించలేదు. కాగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 9ను అధికారికంగా విడుదల చేసింది. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో 50 శాతం మహిళలకు రిజర్వు చేయనున్నారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన ఓటరు జాబితా, రిజర్వేషన్లను అధికారులు తయారు చేశారు. పీఓలు, ఏపీఓలను నియామకం చేసి శిక్షణ సైతం పూర్తి చేశారు. ఎన్నికల సంఘం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వెలువరించే అవకాశాలు ఉ న్నట్లు సంబంధిత అధికార వర్గాలు అంటున్నాయి.ఫముగిసిన ప్రక్రియ..

వంద శాతం ఎస్టీ జనాభా కలిగిన పంచాయతీల్లో సర్పంచి స్థానం సహా వార్డు సభ్యుల స్థానాలు ఎస్టీలకే రిజర్వ్ అవుతాయి. ఎస్టీ, ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తారు. కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, లోకల్‌బాడీ అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్, జడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, డీపీవో మదన్ మెహన్‌తో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలు కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయా మండలాలకు సంబంధించి ఓటర్ల జాబితాల ఆధారంగా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను ముగించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా రిజర్వేషన్ ప్రక్రియ వివరాలు బయటకు రాకుండా తగు జాగ్రత్తలను అధికార యంత్రాంగం తీసుకుంది. రిజర్వేషన్లు వివరాలు ముందుగా బయటికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించినట్లు తెలుస్తోంది.




ఫసర్పంచ్, ప్రాదేశిక ఎన్నికలకు సన్నద్ధం

జిల్లాలోని 20 జడ్పీటీసీ, 20 ఎంపీపీ, 216 ఎంపీటీసీల స్థానాలకు అవసరమయ్యే నోడల్ అధికారులను ఎంపిక చేశారు. 20 మండలాల్లోని 385 జీపీల్లో సర్పంచులు, వార్డు సభ్యులకు సంబంధించి రిజర్వేషన్ల ప్రక్రియ ముగించి వాటికి సంబంధించిన ముందస్తుగా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణ కోసం సరిపడా ఉద్యోగులు, ఇతర అన్ని రకాల పనులను ఇదివరకే పూర్తి చేశారు. బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ ఓట్ల వ్యవహారం, వివిధ రకాల బా?ధ్యతలు అప్పగించనున్నారు. ఒక్కొక్కరు ఒక్కో రకమైన పనులను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ మేరకు జాబితాకు కలెక్టర్ సత్యప్రసాద్ ఆమోదముద్ర వేశారు. అదనపు కలెక్టర్ బీఎస్ లత, లోకల్ బాడీ అదనపు కలెక్టర్ రాజాగౌడ్, జడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, డీపీవో మదన్‌మోహన్‌లతో పాటు పలువురు జిల్లా అధికారులకు వివిధ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను అప్పగించనున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం



కోదాడ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.నియోజకవర్గం లోని గ్రామ పంచాయతీలు, మండలాలలోని వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఎంపీడీవోలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. అదేవిధంగా మండలాల పరిధిలో ఎంపీటీసీలు,సర్పంచ్‌ల రిజర్వేషన్లను శనివారం ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించారు.2011జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లను నిర్ణయించగా,2024 లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వే ఆధారంగా బీసీల రిజర్వేషన్లు ఖరారు చేయడం విశేషం.కోదాడ మండల సర్పంచ్ ల రిజర్వేషన్లు అడ్లూరు బీసీ మహిళ,అల్వాలపురం బీసీ జనరల్,బిక్యా తండా జనరల్, చిమిర్యాల జనరల్, దొరకుంట బీసీ జనరల్, గణపవరం ఎస్సీ మహిళా, గుడిబండ ఎస్సీ జనరల్, కాపుగల్లు బీసీ జనరల్, కూచిపూడి జనరల్, కూచిపూడి తండా ఎస్టీ జనరల్, నల్లబండ గూడెం బీసీ జనరల్, రామలక్ష్మం పురం జనరల్ మహిళ, రెడ్లకుంట ఎస్సీ జనరల్, తొగర్రాయి బీసీ మహిళ రిజర్వేషన్లను అధికారంగా ప్రకటించారు.

# సంస్కృతి సంప్రదాయాలు ప్రతీక బతుకమ్మ

### - శ్రీరాముల భూక్య ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్



నల్గొండ పట్టణం మిర్యాలగూడ రోడ్డు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాముల భూక్య ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాముల భూక్య మాట్లాడారు తెలంగాణ మహిళల ఆత్మీయత ఆధ్యాత్మికత సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక నిలుస్తుందని అన్నారు పకృతిని దైవంగా పూజించి పండుగ బతుకమ్మ నిలుస్తుంది ఇలాంటి పనులు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అని తెలిపారు. మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సినిమా



## రెచ్చిపోయిన సంజన..

బిగ్ బాస్ సీజన్ 9 రోజు రోజుకు ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతుంది. సెలబ్రెటీలకు, కామనర్స్ కు మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనేలా ఉంది.. హౌస్ లో రెండు టీమ్స్ పోటాపోటీగా ఒకరిపై ఒకరు వాదనలు చేసుకుంటూ.. అరుచుకుంటూ గొడవలు పెట్టుకుంటూ నానా రచ్చ చేస్తున్నారు.వారాంతం వచ్చిందంటే చాలు కింగ్ నాగార్జున ఎంట్రీ ఇస్తారు. వారం మొత్తం హౌస్ మేట్స్ చేసిన రచ్చ పై నాగ్ చర్చించి తప్పు ఒప్పులు చెప్తారు. ఇక ఆదివారం ఒకరిని ఎలిమినేట్ చేస్తారు. ఇప్పటికే హౌస్ నుంచి ఇద్దరు ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేశారు. ఇక ఈ వారం సంజన ఎలిమినేట్ అవుతుంది అంటూ ముందే అనౌన్స్ చేశారు. ఆమె ఎలిమినేట్ అని ఇప్పటికే విడుదల చేసిన ప్రోమోల్లో సంజన ఎలిమినేట్ అయ్యిందని అనౌన్స్ చేశారు.

ఒక్కసారిగా పాము కరిచేసింది.. అతను చనిపోయేసరికి అందరం షాక్ అయ్యాం..!

తాజాగా విడుదల చేసిన ప్రోమోలో సంజన హౌస్ నుంచి ఎలిమినేట్ బయటకు వచ్చేసింది. ఈ ప్రోమోలో సంజనను స్టేజ్ పైకి పిలిచిన నాగ్ .. హౌస్ లో ఉన్నవారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకొక్కరి పై సంజన రెచ్చిపోయింది. స్టేజ్ పైకి వచ్చిన సంజన .. ఎలా ఎలిమినేట్ అయ్యానో అర్థం కావడం లేదు సార్ అని చెప్పింది. డ్ . అన్ని ఒక్కసారి అంటే బాగుంటుంది.. అదే కంటిన్యూ చేస్తే వాళ్లకు ఇరిటేషన్ వస్తుంది అని అన్నారు. సుమన్ శెట్టితో మొదలు పెడదాం అని అనగానే దేనికి స్టాండ్ తీసుకోడు అని అంది.. దానికి నాగ్ స్టాండ్ తీసుకోడు పోనీ అండర్ స్టాండింగ్ ఉందా అని అడిగితే లేదు సార్ అని చెప్పింది సంజన.

లక్షల్లో సంపాదిస్తున్నా..శ్మశానంలో ఆరు అడుగుల స్థలం మాత్రమే ఉంది.. సీరియల్ బ్యూటీ ఓపెన్ కామెంట్స్

ఆతర్వాత శ్రీజ మార్చుకోవాల్సింది ఏంటి.? అని నాగ్ సంజనను అడిగ్గా.. 1000 పర్సెంట్ వర్స్ట్ ఆర్గ్ మెంట్ నుంచి 300 పర్సెంట్ వర్స్ట్ ఆర్గ్ మెంట్ కు దిగింది సార్ అని తెలిపింది. ఆతర్వాత భరణి మిస్ యూ సంజనగారు అని అనగానే బయటకు వెళ్ళడానికి ఓటేసింది నువ్వే కదా అని నాగ్ భరణికి కౌంటర్ ఇచ్చారు. ప్రతి రోజూ అన్న చెల్లిగా ఉండాల్సిన అవసరం లేదు అని సంజన కూడా చెప్పుకొచ్చింది. ఆతర్వాత హరీష్ పేరు చెప్పగానే .. ఏం చెప్పినా కూడా ఆయన గొడవకు వచ్చేస్తారు. ఆయనతో ఉండలేం.. తనే గొప్ప.. తనే ప్రైమ్ మినిస్టర్ లా ఫీల్ అవుతుంటాడు. తొక్కేస్తున్నారు మనుషుల్ని అక్కడ అని సీరియస్ అయ్యింది సంజన. ఆతర్వాత రాము రాథోడ్ పేరు చెప్పగానే సంజన శివాలెత్తింది. కొంతమందిని పెద్దగా ట్రీట్ చేస్తుంది.. కొంతమందిని చిన్నగా ట్రీట్ చేస్తుంది అన్నాడు.. ఎప్పుడురా నేను నిన్ను చిన్నగా ట్రీట్ చేశాను.. బిడ్డా..? ఎంత చీప్ అమ్మాయివి అన్నావు.. అనగానే నేను అనలేదు అని రాము అన్నాడు.. దానికి సంజన రికార్డింగ్ ఉంది ఊర్కో అంటూ ఫైర్ అయ్యింది. చివరిగా ఇమ్మూ పేరు చెప్పగానే ఇమ్మాన్యుయేల్ ఎమోషనల్ అయ్యాడు.అతను స్వీట్ హార్ట్ ఏడవకు అని చెప్పింది. వెంటనే ఇమ్మూ ఆమె ఒళ్లో తలపెట్టుకొని పడుకుంటే నాకు మా అమ్మే గుర్తొచ్చింది సార్ అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు ఇమ్మూ. . దాంతో సంజన కూడా ఎమోషనల్ అయ్యింది.





## ఈ మార్పులను లైట్ తీసుకోవద్దు..

మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (%ాఅజవతీ%) ఒకటి.. జీర్ణక్రియ నుండి శక్తి నిల్వ వరకు.. అలాగే.. శరీరం నుండి విషాన్ని తొలగించడం వరకు అనేక ముఖ్యమైన విధులను లివర్ నిర్వహిస్తుంది. ఇది రక్తాన్ని ఫిల్టర్ చేస్తుంది.. అవసరమైన ప్రోటీన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇంకా పిత్తాన్ని ఉత్పత్తి చేస్తుంది.. ఇది ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. అయితే.. కాలేయ కణాలు అసాధారణంగా పెరగడం ప్రారంభించినప్పుడు.. దానిని కాలేయ క్యాన్సర్ అంటారు.. లివర్ క్యాన్సర్ ప్రాణాంతకమైన జబ్బు.. ఇది దీర్ఘకాలికంగా మద్యం సేవించడం, హెపటైటిస్ బి %-% సి ఇన్ఫెక్షన్లు, కొవ్వు కాలేయ వ్యాధి, ఊబకాయం లేదా క్యాన్సర్ కుటుంబ చరిత్ర వంటి అనేక కారణాల వల్ల రావచ్చు. ఈ వ్యాధి క్రమంగా కాలేయ పనితీరును ప్రభావితం చేస్తుంది.. ఇంకా శరీరానికి తీవ్రమైన పరిణామాలను కలిగించి.. మరణానికి దారితీస్తుంది.

కాలేయ క్యాన్సర్ శరీరం నిర్విషీకరణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది.. దీని వలన రక్తంలో విషపదార్థాలు పేరుకుపోతాయి. ఇది అలసట, బరువు తగ్గడం, జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కాలేయ క్యాన్సర్ రెండు ప్రధాన రకాలు: కాలేయ కణాలలో ఉద్భవించే అత్యంత సాధారణమైన హెపాటోసెల్యులర్ కార్సినోమా (%ఎజజ%).. పిత్త వాహికలలో అభివృద్ధి చెందుతున్న కోలాంగియోకార్సినోమా.. ఈ క్యాన్సర్ చాలా ప్రమాదకరమైనదిగా పరిగణించబడుతుంది.. ఎందుకంటే దీని లక్షణాలు తరచుగా ప్రారంభ దశలో అస్పష్టంగా ఉంటాయి.. దానిని గుర్తించే సమయానికి, వ్యాధి అప్పటికే తీవ్రమైన దశకు చేరుకుంటుంది. కాలేయ పనితీరు తగ్గడం ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుంది.. ఇది శరీరం క్రమంగా బలహీనపడటానికి దారితీస్తుంది.

కాలేయ క్యాన్సర్ లక్షణాలు ఏమిటి?

%ూ××మీ%లోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం మాజీ డైరెక్టర్ డాక్టర్ అనన్య గుప్తా కాలేయ క్యాన్సర్ లక్షణాల గురించి వివరించారు. కాలేయ క్యాన్సర్ లక్షణాలు క్రమంగా కనిపిస్తాయి.. తరచుగా సాధారణ అనారోగ్యంగా విస్మరించబడతాయి. అలసట, ఆకలి లేకపోవడం, వివరించలేని బరువు తగ్గడం సాధారణ ప్రారంభ సంకేతాలు.. రోగులు ఉదరం కుడి వైపున నిరంతర నొప్పి లేదా భారాన్ని అనుభవించవచ్చు. కళ్ళ %-% చర్మం పసుపు రంగులోకి మారడం.. తరచుగా వాంతులు లేదా వికారం కూడా కాలేయ క్యాన్సర్ సంకేతాలు కావచ్చు.

తీవ్రమైన సందర్భాల్లో, పొత్తికడుపు వాపు, కాళ్ళ వాపు, శరీర బలహీనత పెరుగుతాయి. కొంతమంది రోగులు రక్తపు వాంతులు లేదా రక్తస్రావం కూడా అనుభవించవచ్చు. ఈ లక్షణాలు ఇతర వ్యాధుల మాదిరిగానే ఉంటాయి, కాబట్టి సకాలంలో రోగ నిర్ధారణ చాలా అవసరం. %జు% స్కాన్లు, %వీ=×%లు, బయాప్సీలు ఈ వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించగలవు. ముందస్తుగా గుర్తించడం చికిత్సను సులభతరం చేస్తుంది. ఇంకా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు.

ఎలా నివారించాలి?

మద్యం %-% ధూమపానం నుండి దూరంగా ఉండండి.

హెపటైటిస్ బి కి వ్యతిరేకంగా టీకాలు వేయించుకోండి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.

ఊబకాయం %-% కొవ్వు కాలేయాన్ని నివారించండి.

రోజూ వ్యాయామం చేయండి.

మీ కాలేయాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోండి..

మీకు ఏమైనా సమస్యలుంటే.. వైద్య నిపుణులను సంప్రదించండి..



## దిష్టికాయ కాదు దివ్య ఔషదం.. గుమ్మడి కాయతో టన్నులకొద్ది ఆరోగ్యం..!

గుమ్మడికాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, బీటా కెరోటీన్ ఎక్కువగా ఉంటాయి. గుమ్మడికాయ తినడం వల్ల వివిధ రకాల అనారోగ్య సమస్యలను సులువుగా తొలగిస్తుంది. గుమ్మడికాయలో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వలన జీర్ణశక్తి పెరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గుమ్మడికాయలో కేలరీలు తక్కువగా, ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వలన శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. దీంతో కణాల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుమ్మడికాయను తినడం వల్ల సెరోటోనిన్, మెలటోనిన్ ఉత్పత్తి అవుతాయి. ఇవి నిద్ర నాణ్యతను పెంచుతాయి. గుమ్మడికాయ తింటే నిద్రలేమి ఉండదు.

యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్లు గుమ్మడికాయలో అధికంగా ఉంటాయి. దీని వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్, పొటాషియం, విటమిన్ సి కంటెంట్ గుమ్మడికాయలో అధికంగా ఉంటుంది. దీని వలన గుండె పనితీరు మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుమ్మడికాయలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సాయపడతాయి.

గుమ్మడికాయను తరచూ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. గుమ్మడికాయలో విటమిన్లు ఎ,సి, ఈ, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడికాయలో విటమిన్ ఎ కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన కంటి ఆరోగ్యం మెరుగవుతుంది, వయస్సు సంబంధిత కంటి సమస్యలు తగ్గుతాయి. గుమ్మడికాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్స్ నుంచి దూరంగా ఉంచుతుంది. గుమ్మడికాయ తింటే చర్మం ముడతలు తగ్గుతాయి.

## ల్‌చైర్‌లో మైదానం వీడిన టీమిండియా ప్లేయర్.

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. దీనికి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్‌లు ఆడుతున్నాయి. టీమిండియా తమ రెండవ వార్మప్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో మైదానంలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో భారత మహిళా జట్టు నుంచి ఒక యువ క్రీడాకారిణి బలమైన పునరాగమనం చేసింది. ఈ క్రీడాకారిణి రెండు రోజుల క్రితం తీవ్రమైన గాయంతో బాధపడింది. ఆమె మ్యాచ్ మధ్యలో మైదానం నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. అయితే, ఈ మ్యాచ్‌లో ఆమె అద్భుతంగా రాణించడం గమనార్హం.వీల్‌చైర్‌పై మైదానం వదిలి.. కట్‌చేస్తే.. బలమైన రీఎంట్రీ.. 2025 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ కోసం సిద్ధమవుతున్న భారత మహిళా క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్ అరుంధతి రెడ్డి గాయపడటంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కానీ కేవలం రెండు రోజుల తర్వాత, న్యూజిలాండ్‌తో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అరుంధతి అద్భుతమైన పునరాగమనంతో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ప్రదర్శన ఆమె ఫిట్‌నెస్, స్ఫూర్తిని నిరూపించడమే కాకుండా, ప్రపంచ కప్‌నకు ముందు భారత జట్టుకు ఉపశమనం కలిగించింది. ఈ మ్యాచ్‌లో, అరుంధతి తొమ్మిది ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి, కేవలం 42 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టింది.

ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయం..

వార్మప్ మ్యాచ్ సందర్భంగా, ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ హీథర్ నైట్ ఆడిన పవర్ ఫుల్




షాట్ ఆడడంతో అరుంధతి రెడ్డి ఎడమ కాలుకు తగిలింది. ఫాలో-త్రూ చేస్తున్నప్పుడు ఆమె బంతిని ఆపడానికి ప్రయత్నించినప్పుడు ఈ సంఘటన జరిగింది. బంతి వేగం చాలా ఎక్కువగా ఉండటంతో ఆమె అసౌకర్యంగా పడిపోయింది. తీవ్రమైన నొప్పితో ఉన్నట్లు కనిపించింది. మైదానంలోని వైద్య బృందం వెంటనే ఆమెకు సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. కానీ ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో, అరుంధతిని వీల్‌చైర్‌లో మైదానం నుంచి బయటకు తీసుకెళ్లాల్సి వచ్చింది. ఈ సంఘటన భారత శిబిరంలో ఆందోళనను రేకెత్తించింది.న్యూజిలాండ్‌తో జరిగిన ఈ వార్మప్ మ్యాచ్‌లో అరుంధతి రెడ్డితో పాటు, ఇతర బౌలర్లు కూడా బాగా రాణించారు. ముందుగా బౌలింగ్ చేసిన టీం ఇండియా 8 వికెట్లు కోల్పోయి న్యూజిలాండ్‌ను 232 పరుగులకే పరిమితం చేయగలిగింది. అరుంధతి రెడ్డితో పాటు, శ్రీ చరణి కూడా అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టింది. క్రాంతి గౌడ్ కూడా 2 వికెట్లు పడగొట్టాడు. ప్రతీకా రావల్ కూడా ఒక వికెట్ పడగొట్టాడు.

## ఈ ప్లాన్‌తో బరిలోకి దిగితే ట్రోఫీ పక్కా..

ఆసియా కప్ ఫైనల్‌కు ముందు, బ్యాటింగ్ లెజెండ్ సునీల్ గవాస్కర్ టీమిండియా టీ20ఐ సారథి సూర్యకుమార్ యాదవ్‌కు కీలక సలహా ఇచ్చాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మైదానంలోకి అడుగుపెట్టే ముందు కొన్ని బంతులు తీసుకుని పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సలహా ఇచ్చాడు. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో సూర్యకుమార్ ఐదు ఇన్నింగ్స్ లలో కేవలం 71 పరుగులు మాత్రమే చేశాడు. సగటు 23.66, స్ట్రైకింగ్ 107.57గా ఉంది. అతని స్కోర్‌లలో 7 నాటౌట్, 47 నాటౌట్, 0, 5, 12 ఉన్నాయి.

ఈ ఆసియా కప్ ప్రదర్శన అతని %ఖూా% 2025 ప్రదర్శనకు పూర్తి విరుద్ధంగా ఉంది. అక్కడ అతను 65.18 సగటు, 167.91 స్ట్రైక్ రేట్‌తో 717 పరుగులు చేశాడు. శుక్రవారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో, సూర్యకుమార్ 13 బంతుల్లో 12 పరుగులు చేసి వానిందు హసరంగా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. భారత జట్టు టైటిల్ ఆశల కోసం పరిస్థితులకు అనుగుణంగా మారాల్సిన ప్రాముఖ్యతను గవాస్కర్ నొక్కి చెప్పాడు.

సూర్యకు సలహా ఇచ్చిన గవాస్కర్..

“అతను క్లాస్ ప్లేయర్. నా సలహా ఏమిటంటే, అక్కడికి వెళ్లి మూడు లేదా నాలుగు బంతులు పడ్డాక పరిస్థితులను అంచనా వేయాలి. బంతి వేగం, బౌన్స్ లేదా మలుపు చూడాలి. డగౌట్ నుంచి చూడటం, మైదానంలో ఆడే పరిస్థితులు భిన్నంగా అనిపించవచ్చు” అని గవాస్కర్ అన్నారు. “కొన్నిసార్లు, ఒక బ్యాట్స్‌మన్ ఇప్పటికే సెట్ అయి ఉంటే, పిచ్‌లో ఏమీ లేనట్లు అనిపించవచ్చు. కానీ కొన్ని బంతులు ఆడటం, పరిస్థితులను అర్థం చేసుకోవడం, ఆపై మీ సహజ ఆట ఆడటం ఎల్లప్పుడూ మంచిది” అని ఆయన అన్నారు. ఫైనల్‌కు ముందు రోజు కష్టతరమైన ఆట భారత జట్టుకు ప్రయోజనకరంగా ఉంటుందని గవాస్కర్ అన్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..